



Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక






శుక్రవారం 28-08-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :2 | సంచిక :71 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్


## బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు
# గుంటనక్క కుట్ర

- మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు.. కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
- అటు గుంపుమేస్త్రీ, ఇటు బీజేపీతో దోస్తానా?
- మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
- గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్ లో లలూచీ
- లండన్ మీటింగ్ వివరాలు ఒక్కొక్కటిగా టీఆర్ఎస్ బయటపెడుతుంది
- ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నాడు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత



వివరాలు 3లో..

**ఇది కద నిజం ,హైదరాబాద్ :**

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

# హరీశ్ రావు అరెస్ట్

- కలెక్టరేట్ వద్ద హైటెన్షన్
- బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం
- విద్యార్థులకు హరీశ్ మద్దతు
- పోలీసులతో వాగ్వాదం
- సుబేదారి స్టేషన్‌కు తరలింపు
- జీవో 97పై విద్యార్థుల నిరసన
- కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ ఫైర్



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** హన్మకొండ కలెక్టరేట్ ప్రాంగణం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు మద్దతు తెలపడంతో పాటు, ధర్నా నిర్వహిస్తున్న టీఎన్జీఓ నాయకులకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన బీఆర్ఎస్ ఎల్పీ ఉపనేత, మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావును పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసిన హరీష్ రావు.. సుబేదారి పోలీస్ స్టేషన్ కు నడుచుకుంటూ వెళ్లారు.

2 లో

# గవర్నర్‌ను పరామర్శించిన సీఎం



2 లో

**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** అనారోగ్య కారణాలతో హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రి లో చేరిన తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చికిత్స అనంతరం గురువారం మధ్యాహ్నం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు.

# 2036 ఒలింపిక్స్‌పై మోదీ పిలుపు

- క్రీడలే వ్యక్తిత్వ వికాసం
- యువతపై మోదీ ఫోకస్
- టాలెంట్ హంట్‌కు పిలుపు
- స్పోర్ట్స్ సెంటర్ల ఏర్పాటు
- విభిన్న క్రీడల్లో రాణించాలి
- తెలంగాణలో ఖేలో ఇండియా
- నాలుగు జిల్లాల్లో పోటీలు



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** జాతీయ క్రీడా దినోత్సవం 2026 సందర్భాన్ని పురస్కరించుకుని "ఖేల్ కీ బాత్.. పీఎం కే సాత్" కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ఉన్న యువత, అథ్లెట్లతో వర్చువల్‌గా ముఖాముఖి నిర్వహించారు.

2 లో

# ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ



2 లో

- బస్సులో రూ.50 లక్షల బంగారం మాయం!
- 300 గ్రాముల బంగారంపై కన్నేసిన దొంగలు!
- బస్సులో బ్యాగ్ మాయం.. పోలీసుల దర్యాప్తు!
- టంగుటూరులో బంగారం చోరీ కలకలం!
- పెళ్లి నగలు పోయాయ్.. ప్రయాణికుడికి షాక్!
- సీసీ కెమెరాలు లేవు.. దొంగతనంపై అనుమానాలు!
- రూ.50 లక్షల చోరీ.. బస్సు మొత్తం తనిఖీ!

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక ఆహ్వానం



2 లో

- జిందాల్ యూనివర్సిటీకి కేటీఆర్!
- విద్యార్థులతో కేటీఆర్ ముఖాముఖి!
- కేటీఆర్‌కు అరుదైన గౌరవం!
- ప్రత్యేక ప్రసంగానికి కేటీఆర్‌కు పిలుపు!
- జిందాల్ వర్సిటీలో కేటీఆర్ లెక్చర్!

# ఊర్లకు ఊర్లే జలసమాధి

- వరదల్లో 300 మంది భారతీయులు
- వేలాది మంది గల్లంతు
- భారతీయుల కోసం గాలింపు
- 500 మంది విదేశీయుల ఆచూకీ లేదు
- రసువాలో బీభత్స వరదలు
- భారత్‌కు నేపాల్ ధన్యవాదాలు
- బాధితుల రక్షణపై ఫోకస్
- విపత్తు నుంచి కోలుకుంటాం



2 లో

**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** నేపాల్‌లో ఊహించని స్థాయిలో విరుచుకుపడ్డ అకస్మాత్తు వరదల వల్ల ఊళ్లకు ఊళ్లే కొట్టుకుపోయాయి. కొన్ని గంటల వ్యవధిలోనే వందలాది గ్రామాలు, పట్టణాలు వరద ప్రవాహానికి తుడిచి పెట్టుకుపోయాయి. ఈ ఘోర ప్రకృతి విపత్తులో ఇప్పటి వరకు 160 మంది మరణించగా.. వేలాది మంది ఆచూకీ లేకుండా పోయారు. వీరిలో మానససరోవర్ యాత్రకు వెళ్లిన సుమారు 300 మంది భారతీయ పౌరులు కూడా ఉన్నట్లు.. నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ తెలిపారు.

గంటల వ్యవధిలోనే కొట్టుకుపోయిన పట్టణాలు

కాఠ్మాండ్‌లో జరిగిన ఓ సదస్సులో పాల్గొన్న నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ పాల్గొని ఈ విపత్తు తీవ్రతను వివరించారు. రసువా ప్రాంతంలో సంభవించిన ఈ భీకర వరదల వల్ల కొన్ని గంటల వ్యవధిలోనే ఊళ్లకు ఊళ్లే జలసమాధి అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వేలాది కుటుంబాలు తమ ఇళ్లను కోల్పోయి వీధిన పడ్డారని.. ఇప్పటికీ వేలాది మంది జాడ తెలియకుండా పోయిందని చెప్పారు.

# పూజల పేరుతో పైశాచికం

- బాలికపై దొంగబాబాల దారుణం!
- ఐశ్వర్యం పేరుతో బాలికకు నరకం!
- మూఢనమ్మకాల ముసుగులో అరాచకం!
- దొంగబాబాల బాగోతం బట్టబయలు!
- గుప్త నిధుల పేరుతో ఘోరం!
- పూజల పేరుతో బాలికపై వేధింపులు!
- పోక్సో కేసు.. దొంగబాబాల కోసం గాలింపు!

2 లో

# జనగణనకు తెలంగాణలో లైన్ క్లియర్

- గెజిట్ పునఃప్రచురణకు ఆదేశం
- 40 వివరాల సేకరణకు ఏర్పాట్లు
- కులం, ఉపకులాల నమోదు
- సెప్టెంబర్‌లో జనగణన ప్రారంభం
- ఎన్యూమరేటర్లకు కీలక బాధ్యత
- ఆగస్టు 17 నుంచే సెల్ఫ్ ఎన్‌రోల్‌మెంట్




**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జనగణన-2027' ప్రక్రియకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది.

2 లో

# యూపీలో ఎంఐఎం ఎంట్రీ ఖాయం

- మాది ఓట్లు చీల్చే పార్టీ కాదు!'
- యూపీ బరిలో ఎంఐఎం.. ఒవైసీ క్లారిటీ!
- ప్రత్యర్థులకు ఒవైసీ స్ట్రాంగ్ కౌంటర్!
- యూపీలో ఎంఐఎం దూకుడు.. గెలుపుపై ధీమా!
- 'ఎంఐఎం ఓట్లు చీల్చదు'.. ఒవైసీ ఫైర్!
- యూపీ ఎన్నికలపై ఒవైసీ సంచలన వ్యాఖ్యలు!
- ప్రత్యామ్నాయ శక్తిగా ఎంఐఎం.. ఒవైసీ!

2 లో

# మోదీకి ఖర్గే కీలక లేఖ

- డీలిమిటేషన్‌పై ఖర్గే డిమాండ్లు!
- మోదీకి ఖర్గే కీలక లేఖ!
- డీలిమిటేషన్‌పై కాంగ్రెస్ డెడ్‌లైన్!
- 543 సీట్లు.. 25 ఏళ్లకు ఖర్గే డిమాండ్!
- డీలిమిటేషన్‌పై అఖిలపక్ష భేటీకి పిలుపు!
- మహిళా రిజర్వేషన్లపై ఖర్గే డిమాండ్!
- డీలిమిటేషన్‌పై బుల్డోజర్ నిర్ణయాలు వద్దు!
- మోదీ ముందు ఖర్గే 3 డిమాండ్లు!

2 లో

# ఊర్లకు ఊర్లే జలసమాధి

మొదటి పేజీ తరువాయి

నష్టం ఏ స్థాయిలో ఉందో పూర్తిగా అంచనా వేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు.

భారత యాత్రికుల ఆచూకీ కోసం గాలింపు

వరద ప్రభావిత ప్రాంతమైన రసువా మీదుగా మానససరోవర్ యాత్ర సాగుతుంది. ఈ క్రమంలో యాత్రకు వెళ్లినభారతీయులతో సహా దాదాపు 500 మంది విదేశీ పౌరులు ప్రస్తుతం అధికారులకు అందుబాటులోకి రాకుండా పోయారన్నారు. వీరిలో 300 మందికి పైగా భారతీయులు ఉన్నారని మంత్రి చెప్పారు. అస్వస్థతకు గురైన లేదా చిక్కుకుపోయిన విదేశీయులతో సంబంధాలు పునరుద్ధరించడానికి నేపాల్ ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోందని వివరించారు. తమ సొంత పౌరుల భద్రతకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, విదేశీ పౌరుల క్షేమానికి కూడా అంతే కట్టుబడి ఉన్నామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ విషయంలో వివిధ దేశాల రాయబార కార్యాలయాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు చెప్పారు.

జలప్రళయం.. ఊర్లకు ఊర్లే మాయం.. ఒక్కసారిగా ముంచెత్తిన వరద

భారత్‌కు కృతజ్ఞతలు చెప్పిన మంత్రి

ఇటీవలి కాలంలో దేశాన్ని చుట్టుముట్టిన అతిపెద్ద విపత్తుల్లో ఇదొకటని పేర్కొన్న విదేశాంగ మంత్రి.. ఈ కష్ట సమయంలో భారత్ తక్షణమే స్పందించి సహాయ సామాగ్రిని అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం తమ దృష్టి అంతా బాధితుల రక్షణ, తక్షణ సహాయక చర్యలపైనే ఉందని స్పష్టం చేశారు. అదే సమయంలో దేశ పునర్నిర్మాణం కోసం అంతర్జాతీయ సమాజం నేపాల్‌తో అనుసంధానమై ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వరద ప్రభావం దేశమంతటా లేదని, పోఖారా, మౌంట్ ఎవరెస్ట్ వంటి ప్రధాన పర్యాటక ప్రాంతాలు సురక్షితంగానే ఉన్నాయని చెప్పారు. పర్యాటకులు నేపాల్‌ను సందర్శించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి సహాయపడాలని కోరారు. 2015 నాటి వినాశకర భూకంపం నుంచి కోలుకున్నట్లే.. నేపాల్ ఈ విపత్తు నుంచి కూడా మరింత బలంగా కోలుకుంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# హరీశ్ రావు అరెస్ట్

మొదటి పేజీ తరువాయి

బీఆర్ఎస్ శ్రేణుల ఆగ్రహం

హరీశ్ రావును అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ ముఖ్య నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులకు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ప్రతిపక్ష నాయకులు శాంతియుతంగా ప్రజా సమస్యలపై స్పందిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసు బలగాలతో నిర్బంధాలకు పాల్పడుతోందని, గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని బీఆర్ఎస్ శ్రేణులు మండిపడ్డాయి. ఈ ఘర్షణతో హన్మకొండ కలెక్టరేట్ వద్ద భారీగా పోలీసు బలగాలను మోహరించి భద్రతను కట్టుదిట్టం చేశారు.

వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం (జీవో 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ) ఆందోళన కార్యక్రమాలు చేపట్టగా, టీఎన్జీఓలు కూడా ధర్నా నిర్వహించాయి. తొలుత హరీశ్ రావు పర్యటనకు అనుమతి లేదంటూ పోలీసులు ఉదయాన్నే హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయితే.. అన్ని ఆంక్షలను దాటుకుని హరీశ్ రావు హనుమకొండ కలెక్టరేట్ వద్దకు చేరుకుని ధర్నాలో పాల్గొని విద్యార్థులకు మద్దతు తెలిపారు. హరీశ్ రావు రాకతో కలెక్టరేట్ పరిసర ప్రాంతాల్లో వాతావరణం మరింత వేడెక్కింది. శాంతిభద్రతల దృష్ట్యా పోలీసులు ఆయనను బలవంతంగా అరెస్ట్ చేసి అక్కడి నుండి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# 2036 ఒలింపిక్స్‌పై మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి

'ఖేలో ఇండియా సంవాద్' పేరిట నిర్వహించిన ఈ వినూత్న కార్యక్రమంలో దేశంలోని 1,500కు పైగా కాలేజీల విద్యార్థులు నేరుగా పాలుపంచుకున్నారు. క్రీడలు, ఫిట్‌నెస్ మరియు దేశాభివృద్ధిలో యువత పాత్రపై ప్రధాని ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

దేశ ప్రజలకు, క్రీడాకారులకు జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మేజర్ ధ్యాన్‌చంద్ కృషిని గుర్తుచేస్తూ.. వందేళ్ల క్రితం భారత హాకీ జట్టు న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లిన వైనాన్ని, ఇటీవల తాను న్యూజిలాండ్ వెళ్లినప్పుడు కూడా ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తుచేసినట్లు పేర్కొన్నారు. "ఆటలంటే కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదు; అవి వ్యక్తిత్వాన్ని, కుటుంబాన్ని, రాష్ట్రాన్ని మరియు దేశాన్ని వికసింపజేస్తాయి. క్రీడలు చాంపియన్లనే కాకుండా ఉత్తమ పోటీదారులను తయారుచేస్తాయి. కిందపడినా తిరిగి లేచి గెలిచే దృఢ సంకల్పాన్ని ఇస్తాయి" అని ప్రధాని ఉద్ఘాటించారు. 2012 ఒలింపిక్స్‌లో భారత్ కేవలం 12 రకాల ఆటల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించిందని, ఆ సమయంలో కొన్ని ఆటల పేర్లు కూడా చాలామందికి తెలియదని గుర్తుచేశారు. భారత్‌కు సుదీర్ఘ కోస్తా తీరం, మంచు పర్వతాలు ఉన్నందున సర్ఫింగ్, వింటర్ స్పోర్ట్స్ వంటి విభిన్న క్రీడల్లోనూ మన యువత ప్రావీణ్యం సాధించాలని పిలుపునిచ్చారు. 2036 ఒలింపిక్స్ లక్ష్యంగా ఇప్పటినుంచే ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రధాని తెలిపారు. 5 నుండి 15 ఏళ్ల వయస్సు గల చిన్నారుల్లో ఉన్న ప్రతిభను గుర్తించడానికి 'టాలెంట్ హంట్' చేపట్టాలని సూచించారు. దేశంలో అత్యాధునిక స్పోర్ట్స్ సెంటర్లను నెలకొల్పుతున్నామని, స్పోర్ట్స్ సైన్స్, కోచింగ్ మెళకువలను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు.

తెలంగాణలో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్

రాబోయే డిసెంబర్‌లో 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ తెలంగాణ వేదికగా జరగనున్నాయని ప్రధాని మోదీ తెలిపారు. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పోటీలను వైభవంగా నిర్వహించనున్నారు. క్రీడాకారులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను చాటాలని పిలుపునిచ్చారు.

# మోదీకి ఖర్గే కీలక లేఖ



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** దేశ భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపే నియోజకవర్గాల పునర్విభజన వంటి సున్నితమైన అంశంపై ప్రభుత్వం ఏకపక్షంగా ముందడుగు వేయకూడదని ఏఐసీసీ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోడీని విజ్ఞప్తి చేశారు. డీలిమిటేషన్ బిల్లును బలవంతంగా తీసుకురావొద్దని నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలపై చర్చించేందుకు తక్షణమే అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. డీలిమిటేషన్ పై ప్రత్యేకంగా పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేయబోతున్నారనే చర్చ నేపథ్యంలో తాజాగా మోడీకి ఖర్గే లేఖ రాశారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు స్పష్టమైన డిమాండ్లను ప్రధాని ముందుంచారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్లు:

ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ స్థానాల సంఖ్యను మార్చకుండా మరో 25 సంవత్సరాల పాటు ఇలాగే కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ స్థానాల ప్రాతినిధ్యంలో ఎలాంటి మార్పులు చేయకుండా ప్రస్తుత సంఖ్యనే మరో 25 ఏళ్ల పాటు కొనసాగించాలన్నారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికల నాటికే చట్టసభల్లో మహిళలకు మూడో వంతు రిజర్వేషన్లను అమల్లోకి తీసుకురావాలని ఖర్గే డిమాండ్ చేశారు. గతంలో ఏప్రిల్ 16, 17 తేదీల్లో చేసిన విధంగా బుల్డోజర్ తరహా నిర్ణయాలను మళ్లీ పునరావృతం చేయవద్దని హెచ్చరించారు. ఈ విషయంలో జులై 16, 2026న తాను రాసిన లేఖను కూడా ఖర్గే గుర్తు చేస్తూ ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరించి అన్ని పార్టీల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.

# కేటీఆర్‌కు ప్రతిష్ఠాత్మక ఆహ్వానం



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరో ప్రతిష్ఠాత్మక ఆహ్వానం అందింది. హర్యానాలో ప్రముఖ ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీకి విచ్చేసి.. అక్కడి విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడటంతో పాటు.. వారిని ఉద్దేశించి డిస్టింగ్విష్డ్ పబ్లిక్ లెక్చర్ ఇవ్వాల్సిందిగా సదరు యూనివర్సిటీ కేటీఆర్ ను ఆహ్వానించింది. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ వైస్ చాన్స్ లర్ ప్రొఫెసర్ సి. రాజ్ కుమార్ ఈ మేరకు కేటీఆర్ కు లేఖ రాశారు. ఆయన రాకతోపాటు.. ఆలోచనలు విద్యార్థులకు ఇచ్చే ప్రసంగం ఎంతో స్ఫూర్తినిస్తాయని, వారిలో ప్రేరణ కలిగిస్తాయని పేర్కొన్నారు. కేటీఆర్ కు అనుకూలమైన తేదీ, సమయాన్ని బట్టీ సెప్టెంబర్, అక్టోబర్ 2026లో కార్యక్రమాన్ని నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు లేఖలో తెలిపారు.

ఈ సందర్భంగా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన భారత్‌లోనే తొలి రాజ్యాంగ మ్యూజియం, రైట్స్ అండ్ ఫ్రీడమ్స్ అకాడమీని సందర్శించాలని కూడా కేటీఆర్‌ను ఆహ్వానించారు. భారత రాజ్యాంగానికి ఆమోదం లభించి.. 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ రాజ్యాంగ మ్యూజియంలో రాజ్యాంగ నిర్మాణ సమయంలో ఎదురైన పోరాటాలు, సవాళ్లు, రాజ్యాంగ నిర్మాతల కృషిని ప్రతిబింబించేలా ప్రదర్శనలు ఏర్పాటు చేశారు.

2009లో స్థాపించిన ఓ.పీ. జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ ప్రస్తుతం దేశంలోని వివిధ విభాగాల, పరిశోధనాధారిత విద్యా సంస్థల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి ర్యాంకింగ్స్‌లోనూ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ విశేష గుర్తింపు సాధించింది. టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆన్‌లైన్ లెర్నింగ్ ర్యాంకింగ్స్--2024లో గోల్డ్ రేటింగ్ పొందడంతో పాటు, క్యూఎస్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్‌లో వివిధ విభాగాల్లో ప్రముఖ స్థానాలు దక్కించుకుంది. 2020లో భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ నుంచి 'ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఎమినెన్స్' హోదాను కూడా పొందింది. గతంలో రాష్ట్రపతులు, ఉప రాష్ట్రపతులు, భారత ప్రధాన న్యాయమూర్తులు, కేంద్ర మంత్రులు, గవర్నర్లు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సహా పలువురు ప్రముఖులు జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కేటీఆర్ ఈ ఆహ్వానాన్ని స్వీకరించి యూనివర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులతో తన ఆలోచనలను పంచుకుంటారని యూనివర్సిటీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

# పూజల పేరుతో పైశాచికం




**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** గుప్త నిధులు, ధన లాభం వస్తుందంటూ మూఢనమ్మకాల పేరుతో ఒక మైనర్ బాలికపై దొంగ బాబాలు దారుణానికి ఒడిగట్టారు. పూజల పేరుతో బాలికను పలుమార్లు వివస్త్రను చేసి, అసభ్యకరంగా తాకుతూ నరకయాతనకు గురిచేసిన దిగ్భ్రాంతికర సంఘటన అనంతపురంలో వెలుగు చూసింది. ఈ ఘటనపై పోలీసులు ఐదుగురు నిందితులపై పోక్సో సహా వివిధ తీవ్రమైన సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. అనంతపురం నగరానికి చెందిన ఓ వ్యక్తికి మహాలక్ష్మి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అతనికి ఉన్న హోటల్ వ్యాపారంలో భారీగా లాభాలు వస్తాయని, లక్ష్మీదేవి కటాక్షిస్తుందని నమ్మబలికిన మహాలక్ష్మి.. అందుకోసం ప్రత్యేక పూజలు చేయాలని సూచించింది. పూజలో భాగంగా అతని మైనర్ కుమార్తెను వివస్త్రగా కూర్చోబెడితే కోరుకున్న ఐశ్వర్యం సొంతమవుతుందని మాయమాటలు చెప్పింది. మొదట ఆ తండ్రి ఒప్పుకోకపోయినా, మహాలక్ష్మి పదే పదే నమ్మబలకడంతో చివరకు అంగీకరించాడు.

6 నెలలుగా మూఢనమ్మకాల పేరుతో నరకం..

బాధితురాలిని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లిన హేమంత్ అనే దొంగ బాబా. ఆమెను వివస్త్రగా చేసి పూజల పేరుతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. అంతటితో ఆగకుండా పూజలు ఫలించలేదనే సాకుతో ఈ నెల 8న తన కుమారుడు బాలసుబ్రహ్మణ్యం, విజయ్ కుమార్ అనే వ్యక్తులతో కలిసి మళ్లీ బాలికను వివస్త్రను చేసి పూజలు నిర్వహించారు. అయినా ఫలితం రాలేదని చెప్పి.. ఈ నెల 9న బాలికను, ఆమె తల్లిని కడపలోని వెంకటేష్ యాదవ్ అనే మరో దొంగ గురువు వద్దకు తీసుకెళ్లారు. అక్కడ పూజల పేరుతో బాలికను తీవ్ర చిత్రహింసలకు గురిచేశారు. ఈనెల 11న మరోసారి పూజలు చేయాలంటూ బాలికను నిందితులు కారులో ఎక్కించుకుని తీసుకెళ్తుండగా, స్థానికులు గమనించి అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు.

విషయం తెలిసి భయాందోళనకు గురైన దొంగ బాబాలు, బాలికను ఆమె తల్లిని కారులో నుంచి దింపేసి అక్కడి నుంచి పరారయ్యారు. బాధితుల ఫిర్యాదు మేరకు కడప జిల్లా వల్లూరు పోలీసులు మొదట జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. తదనంతరం బుధవారం రోజున ఈ కేసును ఘటన పరిధిలోకి వచ్చే అనంతపురం వన్ టౌన్ పోలీస్ స్టేషనకు బదిలీ చేశారు. ఈ దారుణానికి పాల్పడిన దొంగ బాబాలు హేమంత్. బాలసుబ్రహ్మణ్యం, వెంకటేష్ యాదవ్‌తో పాటు వీరికి సహకరించిన మహాలక్ష్మి.. సాయి ప్రణవ్‌లపై పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేసి, పరారీలో ఉన్న నిందితుల కోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు.

# ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** ప్రకాశం జిల్లా టంగుటూరు సమీపంలో కావేరి ట్రావెల్స్ బస్సులో భారీ చోరీ కలకలం రేపింది. బెంగళూరు నుంచి విజయవాడకు వెళ్తున్న బస్సులో ఓ ప్రయాణికుడికి చెందిన సుమారు రూ.50 లక్షల విలువైన 300 గ్రాముల బంగారం చోరీకి గురైంది. దీంతో ప్రయాణికుల్లో ఒక్కసారిగా ఆందోళన నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. వివాహ కార్యక్రమం కోసం వెంకట కృష్ణ అనే వ్యక్తి బెంగళూరు నుంచి విజయవాడకు వెళ్తున్నాడు. అతడు కావేరి ట్రావెల్స్ బస్సులో బంగారు నగలతో కూడిన బ్యాగును వెంట తీసుకెళ్తున్నాడు. టంగుటూరు సమీపానికి చేరుకునే సమయానికి బ్యాగు కనిపించకపోవడంతో చోరీ జరిగినట్లు గుర్తించాడు. వెంటనే వెంకట కృష్ణ టంగుటూరు పోలీసులకు సమాచారం అందించాడు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కావేరి ట్రావెల్స్ బస్సును టంగుటూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బస్సులోని ప్రయాణికుల వివరాలు, లగేజీ, ఇతర ప్రాంతాలను పరిశీలిస్తూ చోరీకి సంబంధించి ఆధారాలను సేకరిస్తున్నారు.

ఈ ఘటనతో బస్సులో ప్రయాణిస్తున్న ఇతర ప్రయాణికులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ట్రావెల్స్ బస్సుల్లో ప్రయాణికుల భద్రత కోసం ఏర్పాటు చేయాల్సిన సీసీ కెమెరాలు లేకపోవడం వల్లే చోరీకి అవకాశం ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చోరీ జరిగిన సమయంలో బస్సులో ఎవరెవరు ప్రయాణించారు?.. బంగారం ఉన్న బ్యాగును ఎవరు తీసుకెళ్లారు?.. అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాలు లేకపోవడంతో దర్యాప్తు అధికారులకు సవాల్‌గా మారింది.

# గవర్నర్‌ను పరామర్శించిన సీఎం



**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** అనారోగ్య కారణాలతో హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద ఆస్పత్రి లో చేరిన తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా చికిత్స అనంతరం గురువారం మధ్యాహ్నం ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. బుధవారం రాత్రి యశోద ఆస్పత్రి నిపుణులైన వైద్యుల బృందం గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు గుండె సంబంధిత శస్త్రచికిత్స నిర్వహించి విజయవంతంగా స్టంట్ వేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉండటంతో డిశ్చార్జ్ చేశారు. కాగా, గురువారం ఉదయం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి ఆస్పత్రికి వెళ్లి గవర్నర్‌ను నేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, ఆయన త్వరగా పూర్తి కోలుకోవాలని ఆకాంక్షించిన విషయం తెలిసిందే.

# జనగణనకు తెలంగాణలో లైన్ క్లియర్

మొదటి పేజీ తరువాయి

కేంద్ర హోంశాఖ ఆగస్టు 14న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ నంబర్ 4505(ఈ)ను తెలంగాణ రాష్ట్ర గెజిట్‌లో పున:ప్రచురించాలని జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టబోయే జనాభా గణనకు అధికారికంగా మార్గం సుగమమైంది. అయితే, జనగణన జనాభా లెక్కింపు విడతలో పౌరుల నుంచి మొత్తం 40 రకాల వివరాలను సేకరించాలని కేంద్ర రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు. 1948 సెన్సస్ చట్టంలోని నిబంధనల ప్రకారం నియమించబడే ఎన్యూమరేటర్లు ఇళ్లకు వెళ్లి ఈ వివరాలను సేకరించేందుకు అధికారం కల్పించారు.

ఇప్పటికే 40 ప్రశ్నలకు నోటిఫై చేసిన కేంద్రం

అయితే, జనగణనలో అడిగే 40 ప్రశ్నలను కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే నోటిఫై చేసింది. వాటిలో కులం, కోవిడ్ టీకా వేయించుకున్న ప్రదేశం వంటి అంశాలు ఉన్నాయి. మహిళలు, పురుషుల లెక్కింపుతో పాటు కులం, ఉపకులాలను లెక్కించి జాబితా రూపొందించనున్నారు. జన గణన ప్రక్రియ సెప్టెంబర్ 1న ప్రారంభమై సెప్టెబర్ 30తో ముగియనుంది. అంతకు ముందే ఆగస్టు 17 నుంచి 31 వరకు ప్రజలు తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం కల్పించింది.

# యూపీలో ఎంఐఎం ఎంట్రీ ఖాయం




**న్యూస్ డెస్క్, 27 ఆగస్టు (ఇది కద నిజం):** ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని, అయితే ఎన్ని స్థానాల్లో బరిలోకి దిగుతామనే అంశంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఆల్ ఇండియా మజ్లిస్-ఎ-ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలిపారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. యూపీలో ఎంఐఎం సంస్థాగతంగా మునుపటి కంటే చాలా పుంజుకుందని అన్నారు. ఈసారి గతంలో కంటే అత్యుత్తమ ప్రదర్శన కనబరుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏ స్థానాల్లో, ఎంతమంది అభ్యర్థులను నిలబెడతామనే వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అసదుద్దీన్ ఒవైసీ వెల్లడించారు.

'ఓట్లు చీల్చే పార్టీ' ప్రచారంపై ఫైర్..

ఏఐఎంఐఎం పార్టీపై నిరంతరం ఓట్లు చీల్చే పార్టీ అంటూ వస్తున్న ఆరోపణలను అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా ఖండించారు. ఇలాంటి అసత్య ప్రచారాల ద్వారా ఎన్డీయే అధికారంలోకి వస్తుందనే భ్రమలను కల్పించేందుకు ప్రత్యర్థి పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. కొందరు నాయకులు వల్లించే లౌకికవాదానికి, క్షేత్రస్థాయి వాస్తవాలకు ఎలాంటి సంబంధం లేదని అసదుద్దీన్ ఒవైసీ ఎద్దేవా చేశారు.

ప్రత్యామ్నాయ శక్తిగా ఏఐఎంఐఎం..

ప్రజలు ఇప్పుడు తమ స్వంత రాజకీయ నాయకత్వాన్ని బలపరుచుకోవాలనే నిశ్చయంతో ఉన్నారని, ఏఐఎంఐఎం ఓ బలమైన ప్రత్యామ్నాయంగా మారుతోందని అసదుద్దీన్ ఒవైసీ వ్యాఖ్యానించారు. బిహార్ ఎన్నికల ఫలితాలు ఈ ఆలోచనకు మరింత బలాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. రాబోయే ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో ఎంఐఎం నుంచి పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా విజయం సాధిస్తారని అసదుద్దీన్ ఒవైసీసీ ఆశాభావం వ్యక్తం చేశారు.

# కర్ణాటకలో గోల్డ్ హంట్.. దేవదుర్గ గనిపై భట్టి ఫోకస్..



**ఇది కద నిజం :** కర్ణాటకలోని దేవదుర్గ గని నుంచి పెద్ద ఎత్తున బంగారం, రాగి ఖనిజాలను వెలికితీసి దేశ సంపదను పెంపొందించడానికి అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా, దేవదుర్గ తాలూకా లింగదహళ్ళి గ్రామంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కాపర్, గోల్డ్ మైనింగ్ అన్వేషణ కార్యక్రమాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి, ఖనిజ అన్వేషణ ప్రదేశాలను స్వయంగా పరిశీలించారు. 136 సంవత్సరాల సుదీర్ఘ మైనింగ్ అనుభవం ఉన్న సింగరేణి సంస్థ, కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన టెండర్లలో దేవదుర్గ్ బ్లాక్ ఎక్స్‌ప్లోరేషన్ హక్కులను దక్కించుకుందని ఆయన గుర్తుచేశారు. ఈ ప్రాజెక్టు విజయవంతమై బంగారం, రాగి విరివిగా లభిస్తే ప్రాంతీయంగా నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉపాధి దక్కడంతో పాటు ప్రాంతం త్వరితగతిన అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

పనుల పర్యవేక్షణ వేగవంతం చేసేందుకు సింగరేణి ఆధ్వర్యంలో త్వరలోనే ఒక సైట్ ఆఫీస్‌ను, హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు. కృష్ణానదికి ఇరువైపులా ఉన్న తెలుగు, కర్ణాటక ప్రజల మధ్య విడదీయరాని సాంస్కృతిక బంధం ఉందని, స్థానిక ప్రజల అండదండలతో ఈ ప్రాజెక్టును విజయవంతం చేసి దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేద్దామని కోరారు. సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ, గతంలో తాను ఇక్కడ సీఐగా పనిచేశానని, ఇప్పుడు సింగరేణి అధినేతగా బంగారు, రాగి నిక్షేపాల అన్వేషణ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. అంతకుముందు లింగదహళ్ళి చేరుకున్న భట్టి విక్రమార్కకు స్థానిక నాయకులు ఘనస్వాగతం పలికారు. అధికారులతో సమీక్ష నిర్వహించిన అనంతరం, ఆయన లింగదహళ్ళిలోని చారిత్రక శ్రీ పరమానంద శివాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీల నియామకంపై బహుజనసేన యూత్ డిమాండ్



ఇది కద నిజం,ఆంధ్రప్రదేశ్ : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు త్వరితగతిన న్యాయం అందించేందుకు ఎస్సీ, ఎస్టీ సెల్‌లో డీఎస్పీ స్థాయి అధికారులను తక్షణమే నియమించాలని బహుజనసేన సీటీఎం యూత్ లీడర్ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలపై జరుగుతున్న అన్యాయాలు, దాడులు మరియు వివక్షకు సంబంధించిన ఫిర్యాదులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారుల నియామకం అత్యంత ఆవశ్యకమని ఆయన స్పష్టం చేశారు. బాధితులకు రక్షణ కల్పించడంతో పాటు చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలంటే ఎస్సీ, ఎస్టీ సెల్‌ను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని చైతన్య కోరారు.

# పిట్లం హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో నకిలీ నోట్ల కలకలం



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్: కామారెడ్డి జిల్లా పిట్లంమండల కేంద్రంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్‌లో నకిలీ నోట్లు ఇచ్చి ఓ వ్యక్తి పరారైన ఘటన చోటుచేసుకుంది. స్విఫ్ట్ కారులో వచ్చిన వ్యక్తి రూ.2 వేల విలువైన డీజిల్ కొట్టించుకుని, రూ.500 చొప్పున నాలుగు నకిలీ నోట్లు ఇచ్చి వెళ్లిపోయాడనీ తెలపడంతో బంక్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు బాన్సువాడ రూరల్ సీఐ తిరుపతయ్య, పిట్లం ఎస్సై ఆంజనేయులు తెలిపారు. సీసీటీవీ దృశ్యాల ఆధారంగా సదరు వారు వాహనం మహారాష్ట్రకు చెందినదిగా గుర్తించినట్లు తెలిపారు.

# కంబాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల పరిశీలన



ఇది కద నిజం, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా: కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని కంబాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను ఎంపీడీవో సాయన్న ఆధ్వర్యంలో పరిశీలించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకం ప్రయోజనాలు అందేలా ఇంటింటికి వెళ్లి వివరాలను ధృవీకరించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణ పరిస్థితులు, లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, సుజాత పంచాయతీ కార్యదర్శి ఇంద్ర, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్,విజయవాడ జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం



ఇది కద నిజం :సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంటవద్ద విజయవాడ వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ డీసీఎంను వెనుక నుంచి ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు బస్సు ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మరో 20 మందికి తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 42 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అత్యవసర సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్నారు. బస్సులో చిక్కుకున్న క్షతగాత్రులను బయటకు తీసి చికిత్స కోసం సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతులు, క్షతగాత్రుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వికసిత్ భారత్ థీమ్‌తో లలితాబాగ్ గణేశ మండపం

- స్వర్ణోత్సవాల బ్రోచర్ ఆవిష్కరణ




ఇది కద నిజం, హైదరాబాద్ : లలితాబాగ్ మల్లికార్జున నగర్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న గణేశ నవరాత్రి స్వర్ణోత్సవ వేడుకల సన్నాహాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ యాభై సంవత్సరాల పండుగ వేడుకలను పురస్కరించుకుని రూపొందించిన ప్రత్యేక ఉత్సవ బ్రోచర్‌ను అసోసియేషన్ ప్రతినిధులు అధికారికంగా ఆవిష్కరించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కాస దయానంద్, వైస్ ఛైర్మన్ మునిగంటి సుశీల్ కుమార్, ప్రధాన కార్యదర్శి పి. నరేందర్ రెడ్డి, కోశాధికారి గుండు శ్రీకాంత్లతో పాటు ఇతర ముఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు. స్వర్ణోత్సవ సభను విజయవంతం చేయడానికి చేపడుతున్న ఏర్పాట్లను ఈ సందర్భంగా వారు వివరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో అభివృద్ధి, దేశ పురోగతిపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ ఏడాది “వికసిత్ భారత్” థీమ్‌తో గణేశ మండపాన్ని అత్యంత సుందరంగా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. భక్తిభావంతో పాటు సామాజిక చైతన్యాన్ని రగిలించేలా ఈ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

# కడప సీనియర్ జర్నలిస్ట్ పవన్ పంతుల కన్నుమూత...!



ఇది కద నిజం న్యూస్ కడపజిల్లా ఆగస్టు 27: వైయస్సార్, కడపజిల్లా.. పత్రికారంగంలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ జర్నలిస్ట్ పవన్ పంతుల(69) గురువారం తెల్లవారుజామున 3 గంటల కు రిమ్స్ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. ఆయన మృతితో జిల్లా మీడియా రంగం తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయింది. పవన్ పంతుల సుదీర్ఘ కాలంగా జర్నలిజం రంగంలో సేవలు అందించారు. ప్రముఖ దినపత్రికలైన ‘ఆంధ్రజ్యోతి’, ‘సాక్షి’ లలో సీనియర్ జర్నలిస్ట్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ప్రజా సమస్యలపై అనేక కథనాలను అందించి మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారు. పవన్ పంతులు రాసిన కథనాలు ఎంతో మందిపై ప్రభావం చూపాయి. నిష్పాక్షికమైన వైఖరి, వృత్తిపట్ల నిబద్ధత పంతులు ప్రత్యేకతలు. ఆయన మృతి పట్ల జిల్లాలోని పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు, తోటి జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పవన్ పంతుల మృతి పత్రికారంగానికి తీరని లోటని పేర్కొంటూ, ఆయన కుటుంబ సభ్యులకు తమ తీవ్ర సానుభూతిని తెలియజేశారు. సీనియర్ జర్నలిస్ట్ పవన్ పంతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిద్దాం.

## బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు

# గుంటనక్క కుట్ర



- మెదక్ ఎమ్మెల్యేలతో రహస్య మంతనాలు.. కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచే ప్రయత్నం
- అటు గుంపుమేస్త్రీ, ఇటు బీజేపీతో దోస్తానా?
- మంత్రిగా ఉన్న సమయంలో ఆంధ్రా వ్యాపార సంస్థలతో రూ. వేల కోట్ల పాల వ్యాపారం
- గుంటనక్క, గుంపు మేస్త్రీ మధ్య లండన్ లో లలూచీ
- లండన్ మీటింగ్ వివరాలు ఒక్కొక్కటిగా టీఆర్ఎస్ బయటపెడుతుంది
- ముఖ్యమంత్రి పేరు అనుముల రేవంత్ రెడ్డి కాదు ఆంధ్రా రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రయోజనాలు తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా పనిచేస్తున్నాడు
- తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత

ఇది కద నిజం ,హైదరాబాద్ :

బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు గుంటనక్క (హరీష్ రావు) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నాడని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. బంజారాహిల్స్ లోని తెలంగాణ రక్షణ సేన కార్యాలయంలో గురువారం ఆమె మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ కు చంద్రబాబు నాయుడు వెన్నుపోటు పొడిచిన మాదిరిగా కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు తెరవెనుక కుట్రలు చేస్తున్నాడని విమర్శించారు. మెదక్ ఎమ్మెల్యేలతో ఇటీవలే రహస్య మంతనాలు సాగించాడని...కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని వారితో అన్నాడని చెప్పారు. అటు బీజేపీతోనూ, ఇటు గుంపు మేస్త్రీ తోనూ హరీష్ రావుకు లాలూచీ ఉందన్నారు. ఇక రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రయోజనాలను పణంగా పెట్టి ఆంధ్రా ఏజెంట్ గా మారడని విమర్శించారు. ఇకనైనా రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజల బాగు కోసం పనిచేయకుంటే ఊరుకోమని హెచ్చరించారు.

### బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునే కుట్ర

చేరదీసి రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచేందుకు హరీష్ రావు సిద్ధమయ్యాడని కల్వకుంట్ల కవిత ఆరోపించారు. తిన్నింటి వాసాలు లెక్కపెడుతూ బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకోవాలని కుట్ర చేస్తున్నాడన్నారు. తాను ఏదీ ఆధారాలు లేకుండా మాట్లాడనని...ఇటీవలే మెదక్ జిల్లా ఎమ్మెల్యేలలతో హరీష్ రహస్య మంతనాలు నిర్వహించాడని కవిత చెప్పారు. ఆ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యే ఒకరు తనకు ఈ విషయాలు చెప్పారన్నారు. ఎన్టీఆర్ మాదిరిగానే కేసీఆర్ గొప్ప వ్యక్తి అని కానీ కేసీఆర్ వారసత్వం కేటీఆర్ కు రావద్దని ఆ మీటింగ్ లో హరీష్ రావు కామెంట్లు చేశారని చెప్పారు. బీఆర్ఎస్ ను హస్తగతం చేసుకునేందుకు అటు గుంపు మేస్త్రీతో ఇటు బీజేపీ తో దోస్తానా చేస్తున్నాడన్నారు. బీజేపీ తో హరీష్ రావు దోస్తీకి సంబంధించి తన వద్ద ఆధారాలున్నాయన్నారు. రాజ్ పుష్ప స్త్రైవాక్ ఓపెన్ విల్లాస్ లో బీజేపీ ముఖ్యనేతతో హరీష్ రావు తరచూ సమావేశం అవుతున్నారన్నారు. పాలల్లో పసుపు, మిరియాలు వేసుకోని తాగే ఆ నేత గురించి గూగుల్ చేస్తే తెలిసిపోతుందన్నారు. ఆయనతో మీటింగ్ ఉన్న రోజు హరీష్ రావు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుంటున్నాడని చెప్పారు. ఇప్పుడు తాను బీఆర్ఎస్ లో లేనని ఆ పార్టీ ఎటు పోయిన సరే తనకు సంబంధం లేదని కవిత అన్నారు. కానీ తిన్నింటి వాసాలు లెక్కపెడుతున్న గుంటనక్క గురించి ప్రజలకు తెలియాలనే ఈ విషయం బయటకు చెబుతున్నానన్నారు.

### లండన్ లో గుంటనక్క, గుంపు మేస్త్రీ లాలూచీ

బీజేపీ తో మాత్రమే కాకుండా గుంపు మేస్త్రీతోనూ ఈ గుంటనక్కకు లాలూచీ ఉందన్నారు. ఇటీవలే వీళ్లు లండన్ లో రహస్యంగా సమావేశమై అగ్రిమెంట్ చేసుకోని లాలూచీ పడ్డారని చెప్పారు. ఒకవేళ గుంటనక్కతో గుంపు మేస్త్రీకి ఎలాంటి లాలూచీ లేకపోతే ఆయన్ను క్విడ్ ప్రో కో కింద అరెస్ట్ చేయాలని కవిత డిమాండ్ చేశారు. హరీష్ రావు హెల్త్ మినిస్టర్ గా ఉన్న సమయంలో నారాయణ, చైతన్య కాలేజ్ లకు నెలకు రూ. 5 కోట్ల పాలు పోశారన్నారు. 8 ఏళ్ల పాటు ఆ రెండు సంస్థల ద్వారా 960 కోట్లు దండుకున్నారన్నారు. అంతేకాకుండా కామినేని, యశోద, కిమ్స్ లాంటి కార్పొరేట్ హాస్పిటల్స్ కు కూడా పాలు సరఫరా చేశారన్నారు. ఇదంతా క్విడ్ ప్రో కో కిందకు రాదా అని కవిత ప్రశ్నించారు. గతంలో ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం అంశంలో హరీష్ పేరు ఎత్తిన ముఖ్యమంత్రి ఇప్పుడు ఎందుకు సైలెంట్ అయ్యారో చెప్పాలని డిమాండ్ చేశారు. కచ్చితంగా వీరి మధ్య లండన్ లో లలూచీ అయ్యిందన్నారు. ఆ లాలూచీ కి సంబంధించిన వివరాలను టీఆర్ఎస్ తరఫున ఒక్కొక్కటిగా బయటపెడతానని కవిత చెప్పారు.

### రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ

అటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రావాళ్ల చేతిలో బందీ అయ్యారని కవిత మండిపడ్డారు. తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెడుతూ ఆంధ్రా ఏజెంట్ గా ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ కు ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ను ఆంధ్రావాళ్లను నియమించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ గా ఉన్న బసవరాజు శ్రీనివాస రాజు అనే వ్యక్తి పచ్చి తెలంగాణ వ్యతిరేకి అన్నారు. తెలంగాణను ఉద్యమ సమయంలో రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన వ్యక్తికి ఆ పదవి ఎలా ఇస్తారని ప్రశ్నించారు. తెలంగాణ బ్రహ్మణులలో అర్హులు లేరా అని ప్రశ్నించారు. తెలంగాణ వాదులను, దళితులను ఇష్టానుసారంగా తిట్టిన వ్యక్తికి బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్ పదవి ఇచ్చి దాన్ని రౌడీలకు అడ్డాగా మార్చారని మండిపడ్డారు. అటు యాదగిరి గుట్ట బోర్డు మెంబర్లలో ఆంధ్రా హీరో భార్యకు పదవి కట్టబెట్టారని విమర్శించారు. తెలంగాణ వాళ్ల పైసలతో కట్టిన గుడిలో ఆంధ్రావాళ్లకు పెత్తనం ఎలా ఇస్తారన్నారు. జనసేనకు చెందిన ఓ ఎంపీ కుమారుడు 6 కోట్ల కారు వేసుకోని ఒడిశాకు చెందిన 25 ఏళ్ల అమ్మాయిని గుద్ది చంపితే ముఖ్యమంత్రి పట్టించుకోలేదని కవిత గుర్తు చేశారు. అతని మీద నమోదు చేసిన ఎఫ్ఐఆర్ లో తండ్రి పేరు లేదని, అందులో ఎన్నో కాలమ్ లు ఖాళీగా పెట్టారని మండిపడ్డారు. వేరే కేసులలో కూడా ఇదే విధంగా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారా అంటూ ప్రభుత్వాన్ని, డీజీపీని ప్రశ్నించారు. ఇలాంటి డొల్ల ఎఫ్ఐఆర్ ను నమోదు చేసినందుకు పోలీసులు సిగ్గుపడాలని కవిత వ్యాఖ్యనించారు. అదే భోదన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కుమారుడు ప్రగతి భవన్ బారికేడ్లను గుద్దితేనే అతని జీవితాన్ని ఆగం చేశారని గుర్తు చేశారు. తెలంగాణకు చెందిన మైనార్టీ నాయకుని కుమారుడైనందుకే అలా చేశారన్నారు. కానీ ఆంధ్రా నాయకుల కొడుకు యాక్సిడెంట్ చేస్తే పట్టించుకోరా అని నిలదీశారు.

### అంతటా ఆంధ్రా పెత్తనమే

రెడ్ కో ఛైర్మన్ గా, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ గా అటు ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్ డిపార్ట్ మెంట్ లలో కూడా ఆంధ్రా పెత్తనమే ఉందన్నారు. బయోకాన్ లో తెలుగు మాట్లాడినందుకు 2 వందల మందిని తీసేస్తే ఈ ముఖ్యమంత్రి మాట్లాడడని కవిత అన్నారు. తెలంగాణ జలాలు ఆంధ్రా నాయకుల దోచుకుంటే కూడా ముఖ్యమంత్రికి సోయి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికీ కూడా కాంట్రాక్టులన్నీ ఆంధ్రా వాళ్లకే ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా ఏజెంట్ గా మారారన్నారు. తెలంగాణ ఇందుకోసమో తెచ్చుకున్నామా అని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల సీఎం అమెరికా టూర్ కు కేంద్రం పర్మిషన్ ఇవ్వకపోతే ఆయనకు తెలంగాణ గుర్తుకు వచ్చిందన్నారు. కానీ తెలంగాణకు ఇన్ని నష్టాలు జరుగుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నిజంగా ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే బ్రహ్మణ పరిషత్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు గా తెలంగాణ వారిని నియమించాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రయోజనాల కోసం రేవంత్ రెడ్డి పనిచేయాలని సూచించారు.

### వ్యవస్థీకృత నేరాలు చేసిన బీఆర్ఎస్

కాంగ్రెస్ పార్టీ అరాచకాలను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ పూర్తిగా కాంప్రమైజ్ అయ్యిందని కవిత అన్నారు. పాల వ్యాపారం కోసం హరీష్ రావు, ఆంధ్రా దోస్తులు, రియల్ ఎస్టేట్ బిజినెస్ కోసం కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించటం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఫెయిల్ అయ్యిందని ఇక తామే అధికారంలోకి వస్తామని బీఆర్ఎస్ అంటోందని కవిత చెప్పారు. కానీ అధికారంలో ఉండగా బీఆర్ఎస్ వ్యవస్థీకృత నేరాలకు పాల్పడిందని కవిత చెప్పారు. ఇరిగేషన్, పాలు వ్యాపారం ఒకరు, రియల్ ఎస్టేట్ ఒకరు, ఇసుక దందాను ఒకరు పంచుకున్నారన్నారు. నేరాలను వ్యవస్థీకృతంగా చేసిన బీఆర్ఎస్ కు మళ్లీ అవకాశం ఇద్దామా అంటూ ప్రశ్నించారు. ఆ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని చెప్పారు. పారదర్శకమైన, అవినీతి లేని, కొత్తవాళ్లకు అవకాశం ఇచ్చేందుకు తాము వచ్చామని కవిత చెప్పారు. తమ పార్టీకి అవకాశం ఇస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం పనిచేస్తామని చెప్పారు.

# సినిమా న్యూస్




## బన్నీకి అరుదైన గౌరవం

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్ దేశవ్యాప్తంగా రోజురోజుకూ పెరుగుతోంది. ఇండియాలో అత్యధిక పారితోషికం తీసుకుంటున్న అగ్ర కథానాయకులలో ఒకరిగా నిలిచిన బన్నీ, తన వైవిధ్యమైన సినిమాలతో ఇండియా వ్యాప్తంగా బలమైన ముద్ర వేశారు. ఈ క్రమంలో అల్లు అర్జున్ ఖాతాలో మరో అరుదైన మైలురాయి చేరింది. ప్రతిష్టాత్మక 'ఫోర్బ్స్ ఇండియా షోస్ స్టాపర్స్ 2026' స్పెషల్ ఎడిషన్ కవర్ పేజీపై అల్లు అర్జున్ కవర్ స్టార్ మెరిశారు.

షారుఖ్, విరాట్‌తో పాటు బన్నీ..

స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని సినీ, క్రీడా, సంగీత రంగాలకు చెందిన దేశంలోని టాప్-100 మంది సెలబ్రిటీల జాబితాను ఫోర్బ్స్ ఇండియా రూపొందించింది. బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్, టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ, మహిళా క్రికెటర్ స్మృతి మంధాన వంటి ప్రముఖులు ఈ జాబితాలో స్థానం పొందగా, అల్లు అర్జున్ అత్యంత డిమాండ్ ఉన్న మెయిన్ కవర్ పేజీపై ప్రత్యేకంగా నిలిచారు. కాగా, 'పుష్ప' ఫ్రాంచైజ్ సాధించిన తిరుగులేని విజయం అల్లు అర్జున్ ఇమేజ్‌ను కేవలం తెలుగు సినిమాలకే పరిమితం చేయకుండా, దేశవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద ఆయనకున్న పవర్‌ను, బ్రాండ్ వ్యాల్యూను విపరీతంగా పెంచేసిందని ఈ గుర్తింపు స్పష్టం చేస్తోంది. మరోవైపు ప్రస్తుతం అల్లు అర్జున్ వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న 'రాకా' మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనితో పాటు లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కనున్న 'AA23' ప్రాజెక్ట్ షూటింగ్ కూడా అల్లు అర్జున్ త్వరలోనే పాల్గొననున్నారు.

## అక్టోబర్‌లో విజయ్ విధ్వంసం!

రౌడీ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న జంటగా నటిస్తున్న లేటెస్ట్ హిస్టారికల్ యాక్షన్ డ్రామా 'రణబాలి'. పెళ్లి తర్వాత విజయ్, రష్మికల కలయికలో వస్తోన్న ఈ చిత్రంపై ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో కూడా భారీ అంచనాలు ఉన్నాయి. 'టాక్సీవాలా', 'శ్యామ్ సింగ రాయ్' చిత్రాల ఫేమ్ రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, టి-సిరీస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఇందులో నుంచి వచ్చిన పలు అప్డేట్స్‌తో పాటు.. 'ఏందయ్య సామి' అంటూ వచ్చిన సాంగ్ నెట్టింట చార్ట్ బస్టర్ హిట్ అందుకుంది.




ఇప్పుడు ఇదే జోష్‌తో తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'మన చరిత్రలోని అత్యంత చీకటి అధ్యాయం ఈ అక్టోబర్‌లో ఓపెన్ కాబోతోంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ భారీ పాన్-ఇండియా చిత్రం 2026 అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అత్యంత గ్రాండ్‌గా విడుదల కాబోతున్నట్లు తెలిపారు. ఇక అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో విజయ్ లుక్ సైతం ప్రేక్షకులను విశేషంగా ఆకర్షిస్తుంది. కాగా.. ఈ చిత్రంలో హాలీవుడ్ స్టార్ నటుడు ఆర్నాల్డ్ వోస్లూ (ది మమ్మీ ఫేమ్) కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. అంతే కాకుండా భారీ తారాగణం, పవర్‌ఫుల్ టెక్నికల్ టీమ్‌తో వస్తున్న ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

## నేను రాసింది వేరు.. తీసింది వేరు!

లేడీ డైరెక్టర్ గీతూ మోహన్ దాస్ రూపొందించిన లేటెస్ట్ మూవీ 'టాక్సిక్'. కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా, నయనతార, కియారా అద్వానీ, హుమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించిన ఈ మూవీ భారీ అంచనాల మధ్య ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు వచ్చి యాక్షన్ ప్రియులను ఆకర్షిస్తోంది. అలాగే.. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో కొన్ని భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సమయంలో డైరెక్టర్ గీతూ మోహన్ దాస్‌కు సంబంధించిన ఓ వీడియో నెట్టింట వైరల్ అవుతూ సంచలనంగా మారింది.




టాక్సిక్ చిత్రీకరణ ప్రారంభించే ముందు గీతూ మోహన్ దాస్ తన చిత్ర నిర్మాణ శైలి గురించి మాట్లాడుతూ.. 'నేను రాసేది ఒకటి, చిత్రీకరించేది మరొకటి, ఎడిట్ చేసేది ఇంకొకటి. కానీ సినిమా పూర్తయి విడుదలయ్యాక మాత్రం నాకు సంతోషంగా ఉంటుంది. నేను ఎప్పుడూ స్క్రిప్ట్‌కు కట్టుబడి ఉండను. 'స్క్రిప్ట్‌లో మీరు చదివినది యథాతథంగా తెరపై రాకపోవచ్చు' అని నేను ఎప్పుడూ నిర్మాతలకు చెబుతుంటాను' అంటూ చెప్పుకొచ్చింది. సినిమా తయారీ ప్రక్రియను నమ్ముతూ, ఆ సినిమా తనను ఎక్కడికి నడిపిస్తే అక్కడికి వెళ్తాను అంటూ గీతూ చేసిన ఈ కామెంట్స్ ప్రజెంట్ హాట్ టాపిక్‌గా వైరల్ అవుతున్నాయి.

## రామ్‌కి పవర్‌ఫుల్ టైటిల్ వేట!

టాలీవుడ్ యువ నటుడు రామ్ పోతినేని ప్రస్తుతం 'రాపో23' అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కుతున్న సినిమాలో హీరోగా నటిస్తూ, దర్శకత్వ బాధ్యతలు కూడా చేపట్టారు. రాపో సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని నిర్మిస్తున్న ఈ సినిమాకు శ్యామ్ సీఎస్ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో హీరోయిన్ ఎవరు అనేది ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. అయితే ప్రస్తుతానికి సంయుక్త మీనన్, శ్రీనిధి శెట్టి, నివేదా పేతురాజ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక ఈ మూవీ బృందం చిత్రానికి రెండు టైటిల్స్‌ను పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.

ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం రామ్ పోతినేని 23వ చిత్రానికి ఆసక్తికరమైన టైటిల్‌లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాకు 'ఏక' అనే టైటిల్‌ను ఖరారు చేసి, దానికి 'ది లోన్ వుల్ఫ్' అనే క్యాప్షన్‌ను జోడించే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అదే సమయంలో కేవలం 'ది లోన్ వుల్ఫ్' అనే టైటిల్‌తోనే సినిమాను విడుదల చేస్తే ఎలా ఉంటుందనే అంశాన్ని కూడా మేకర్స్ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఈ రెండింటిలో ఏదైనా ఒక టైటిల్‌ను చిత్ర బృందం ఖరారు చేస్తుందా? లేక మరో కొత్త టైటిల్‌ను ఫిక్స్ చేస్తుందా? అనేది చూడాలి.







## ఇదే అసలైన మాస్ హిట్!

మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన 'ఇరుముడి' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని ఇప్పటికే సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా బుక్‌మైషోలో మరో అరుదైన రికార్డును అందుకుంది. తొలి మంగళవారం బుక్‌మైషోలో 'ఇరుముడి' సినిమాకు ఏకంగా 3.55 లక్షల టికెట్లు అమ్ముడయ్యాయి. ఇదే సమయంలో 'దేవర'కు 2.47 లక్షలు, 'గేమ్ ఛేంజర్'కు 1.35 లక్షలు, 'పెద్ది'కి 1.27 లక్షలు, 'ఓజీ'కి 93 వేల టికెట్లు అమ్ముడయ్యాయి. ఫ్యాన్ ఇండియా స్థాయిలో భారీ అంచనాలతో వచ్చిన చిత్రాలతో పోలిస్తే 'ఇరుముడి'కి తొలి మంగళవారం బుక్‌మైషోలో అత్యధిక టికెట్లు సేల్ కావడం విశేషంగా మారింది.

వీక్‌డే రోజున కూడా ఈ స్థాయిలో బుకింగ్స్ రావడం సినిమాపై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. తొలి మంగళవారం 3.55 లక్షల టికెట్ల సేల్స్‌తో 'ఇరుముడి' అరుదైన రికార్డును నమోదు చేసింది. ఈ లెక్కలతో సినిమా భారీ హిట్‌గా నిలిచిందనే చర్చ జరుగుతోంది. రవితేజ హీరోగా రూపొందిన 'ఇరుముడి' చిత్రంలో ప్రియ భవాని శంకర్ హీరోయిన్గా నటించగా బేబీ నక్షత్ర, సాయి కుమార్ కీలక పాత్రలు పోషించారు. శివ నిర్వాణ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించగా మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ వారు నిర్మించారు.

## 'ఎల్లమ్మ'లోకి దేవిశ్రీ ఎంట్రీ!

స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాతో ఆయన హీరోగా పరిచయం కానున్నారు. బలగం వేణు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సురభి హీరోయిన్‌గా కనిపించనుండగా, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ కొన్ని రోజుల క్రితమే ప్రారంభమైంది. ఇప్పటికే ప్రకాశ్ రాజ్, సురభిపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. తాజాగా దేవిశ్రీ ప్రసాద్ కూడా షూటింగ్‌లో జాయిన్ అయినట్లు తెలుస్తోంది.



ప్రస్తుతం దేవిశ్రీ ప్రసాద్, ప్రకాశ్ రాజ్, ఉత్తేజ్, రచ్చ రవిలపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతానికి ఈ మూవీని వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇప్పటికే పలు ప్రచార చిత్రాలను విడుదల చేయగా, అవి ప్రేక్షకులను అద్భుతంగా ఆకట్టుకున్నాయి. దీంతో ఈ మూవీపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. మ్యూజిక్ డైరెక్టర్‌గా అద్భుతమైన విజయాలను అందుకున్న దేవిశ్రీ ప్రసాద్ నటుడిగా ఏ స్థాయి విజయాన్ని, ప్రశంసలను అందుకుంటారో చూడాలి.